కథ రాయాలని కూర్చున్న అతనిలో కలిగిన ఆలోచనకు ప్రేరణ?

## వి.కె.చైతన్య కథ

# కష్టాల కడలిలో

తెల్లవారుజాము ఐదున్నరవుతుందేమో... సమయం... నిశ్శబ్దంగా జారుతోంది ఆకాశమ్మోంచి... వెలుగు జనారణ్యం పైకి!

మెత్తగా శబ్దం చేసుకుంటూ గదంతా చల్లదనాన్ని నింపుతోంది ఎయిర్ కండీషనర్...

నులివెచ్చని చలీ...

నిశ్శబ్దమూ....

టేబిల్ ముందు మెత్తని కుర్చీలో కూర్చున్న చంద్ర.... చేతిలో పెన్ను.... ముందు పాలనురగలాంటి తెల్లని కాగితాల బొత్తి...!

ఏది... పెన్ను కదల్దేం?

వొకటే రెండు కాగితాలు ఉండలై డస్ట్ బాస్కెట్‌లోకి చేరిపోయాయ్!

ప్రత్యేక సంచికకు కథ పంపించాల్సిన గడువింకా పదిరోజులె....!

పదిరోజులేనా....?!

అనుమానమొచ్చి లెటర్ ఫైల్లో పత్రికనుంచొచ్చిన కార్డుతీసి చూసేడు.... పర్లేదింకా పదిరోజులుంది.

రిలాక్స్‌గా ఫీలయ్యాడు చంద్ర.

రచయితగా వో మెట్టు పైనే ఉన్న చంద్రకి దాదాపన్ని పత్రికల్లోనూ మంచి గుర్తింపుంది.

రాయాల్సిన సబ్జెక్టుంది. పాత్రలూ సిద్ధంగా ఉన్నాయ్.....

మేకప్ పూర్తి చేసుకొని స్టేజిమీదకు రావడానికి సిద్ధపడినట్టు!

కాని ఏదో చిన్న... కన్‌ఫ్యూజింగ్...



ఫార్ములా....! ఫార్ములా....!!
ఎప్పుడూ ఇవ్వే. కొత్తదనం లేదు
దానికి స్పందనవసరం లేదు....
స్ఫూర్తవసరం లేదు....

ఏమీ ఉండక్కర్లా....
కన్స్యూమర్స్ లిస్ట్‌కి సరుకులు పాక్ చేసి ఇచ్చినట్టు...
ఏడెనిమిదేళ్ళగా సాగుతోన్న ఈ

ప్రెడిషన్‌లో మార్పులేదు.

ప్రత్యేక సంచిక....

ప్రత్యేక సంచికలోనూ ఏ మాత్రం ప్రత్యేకత లేని కథలు!

చంద్ర మనస్సులో పారలల్ ఆలోచన్లు కొద్ది కొద్దిగా పక్కలకి తిరుగుతున్నాయ్!

అందుకే ఈ వేళ ఈ కన్‌ఫ్యూజింగ్ చంద్రలో

మనస్సు కన్‌ఫ్యూజింగ్ పెన్నుకి తెలిసిపోయినట్టుంది...

అక్షరం కూడా రాయనుగాక రాయనన్నట్లు... కదలడం లేదు

ఇతని అవస్థను చూసి నవ్వినట్టు....

మెత్తగా కదుల్తోంది కిటికీ బయట... ఫెరన్ మొక్క.

ఆ పక్క పొడుగ్గా సాగిన లిల్లీ కాడ... దాని చివర్నో పువ్వు... అప్పుడే విచ్చుకొంటుం దేమో...

అప్పుడప్పుడే శృంగారాన్నద్దు కుంటోన్న కన్నెపిల్ల పెదవులపై మంచి వొలికిన... చిలిపి చిర్నవ్వు... మత్తుగొలిపినట్టు...

విచ్చుకుంటూ గాల్లో వొదిలిన కూసింత లిల్లిపువ్వు పరిమళం చంద్రను మత్తుగా అలుముకొంటోంది.

ఎక్కడో దూరాన్నుంచి కోయిల పాట వినిపిస్తోంది...

'రావోయి సూరీడా....' అని ఉషో దయాన్ని పిలిచినట్టు చంద్రకి హాయిగా ఉంది.

ముకుళించుకున్న కలువ విచ్చుకోబోతున్నట్టు....

వేకువకి— ఉషోదయానికి మధ్యస్థంగా ఉన్న సమయమూ....

మెత్తగా... మధురంగా పలకరిస్తోన్న కోయిల పలకరింపూ....

నిశ్శబ్దమూ...

ఓహ్....

అలా కిటికీకి ఆనుకు నిల్చుని గడిపెయ్యాలని పిస్తోంది... ఈ వొక్క ఆబ్లిగేషనూ లేకపోతే!

రాయడం ప్పందమ్నుంచి ఆబ్లిగేషన్లోకి జారిపోయిందంటే దాంట్లో స్వచ్ఛతుండదు.

ఎన్నాళ్లనుండో చంద్ర మనస్సు నిండా బాధ.

రచయితను చంపేసుకున్న.... గిల్టీనెస్!

అతని మోరల్ రెస్పాన్సిబిలిటీస్ చంపేసిన... గిల్టీనెస్!!

"హు...! ఇదన్నమాట ఐదింటికీ లేచి, ఈ గదిలోకొచ్చింది. ఇవ్వాళేదో తెగరాసేస్తారు— కాబోలనుకున్నాను. సర్లేండిక కాఫీ తాగొచ్చా..."

టక్కుమని శబ్దం అయ్యేలా కాఫీ కప్పు టేబిల్‌మీద పెట్టెళ్లిపోయింది లలిత.

ఉలికిపడి ఆకాశం వంక చూసిన చంద్రను చూసి పడీ పడీ నవ్వుతోన్నట్టు తెల్లగా తెల్లారిపోయింది. తూరిపింటి ముంగిట్లో వోరగా తెరిచిన వాకిట్లో అప్పట్టాకా వయ్యారంగా సయ్యాటలాడ్తూన్న ఓ నక్షత్రం... చంద్రను వెక్కిరించినట్టు కిల—కిలా నవ్వి చటుక్కున మాయం అయ్యింది.

నీలంరంగు పరదాలు తొలగించుకుని లోనికి.

చెట్లలోంచి దూరంగా... దూమెరుగ్గా ఎఱ్ఱబడ్తోన్న తూరుపు కనిపిస్తోంది.

కుర్చీలోంచి లేచెళ్లి మంచంపై పడుకున్నాడు చంద్ర.

రచయితగా తన వంతు బాధ్యత గుర్తొచ్చిన క్షణం...

"తను రాయడమే ఆలస్యం... హాట్ కేకులయి పోతాయ్..."

"మామూలు గుమస్తా ఉద్యోగాన్నొదిలేసుకుని రచన్లమీదే సుఖంగా బ్రతికే స్థాయికొచ్చేసాను..." అన్న ఆనందం కంటే...

బాధ్యత మర్చిపోతున్న రచయిత గుండెల్లో మాటలే ఎక్కువ చంద్రలో!

"అయ్యో ఆడికేం పాప కాలమే... గొడ్డును బాదినట్టు బాదేడు, ఎవన్నా మందూ మాకు రాసుకున్నావా లేదా....?"

లలిత...! లలితెవర్నో అడుగుతోందింత పొద్దున్నే.

సన్నగా ఏడుపు.... వెక్కి వెక్కి ఏడుస్తోన్నట్టు!

చటుక్కున మంచంమ్మీంచి లేచి హాల్లోకెళ్లాడు చంద్ర.

పనావిడ.... పోలమ్మ... కొంగుతో కళ్ళొత్తుకొంటోంది.

"ఏవయ్యిందంట...?"

పోలమ్మను చూస్తూ.... లలిత వడిగేదు చంద్ర.

"దీని మొగుటండి! నలుగురు పిల్లలా దీనికి వాడూ రిక్షా తొక్కుతాడు, ఇంట్లో కేమీ ఇవ్వడట దీనొక్కదాని కష్టంతో ఇల్లెలా జరుగుద్దీ? అదే ఇదడిగిందేమో.... అందుకే దీనికీ తిప్పలు..."

పోలమ్మ వైపు తిరగి....

"పద అయింటుమోటిస్తాను— అది రాసుకుని టీ తాగుదుగాని..." అంటూ పనావిణ్ణి తీసుకుని వంటింట్లోకి వెళ్లిపోయింది లలిత.

సన్నగా నిట్టూర్చేదు చంద్ర....

పోలమ్మని— ఆవిడ బక్కచిక్కిపోయిన పిల్లల్నీ....

ఎప్పటికీ తీరని తన కష్టాల్ని చూస్తోంటే.... చంద్రకెప్పుడూ వో పాట గుర్తొస్తుంటుంది.

"ఏతమేసి తోడినా.... ఏరు ఎండదూ....
పొగిలి— పొగిలి ఏడ్చినా...
బ్రతుకువిండదు...." అని

ఉదయం నిద్రలేపిన్దగ్గర్నుంచి... రాత్రి

---



## ఏడుపు

"ఎందుకు నాన్నా ఆ మేక అలా ఏడుస్తోంది?" అడిగింది వందన.
"దాన్ని కసాయివాడి దగ్గరకు తీసికెడ్తున్నారు" చెప్పాడు తండ్రి.
"అలాగా స్కూల్‌కి తీసుకెడ్తున్నారేమో అనుకున్నా!" అంది వందన.

జోకర్ (హైదరాబాద్)

నిద్రపోయేదాకా.....

ఏదో ఇంట్లో ఎవరికో పజ్జేస్తూనే ఉంటుంది...

కష్టాలు తీరవు....!

బ్రతుకు మారదు!!!

పేపరు కుర్రాడు పేపరిచ్చిపోయాడు.

ముందు పేజిలోనే పెద్ద హెడ్డింగు...

"కిలో రెండ్రూపాయల బియ్యం పథకంవల్ల... ఏటా ప్రభుత్వానికి కొన్ని కోట్ల అదనపు వ్యయం"

"అయినా ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం. మంత్రి స్టేట్ మెంట్

చంద్ర పెదవులపై... వో క్షణం నవ్వు!

అదోలా! అదోరకంగా!!

ఏమిటో హిపోక్రసి పేపర్నిండా!

లలితను పిల్చి వో కప్పు కాఫీ ఇవ్వమని అనాసక్తిగానే పేపరు తిప్పుతున్నాడు చంద్ర. కథ రాయలేకపోయిన అనీజీనెస్సు..... పేపర్నాసక్తిగా చదవనియ్యడం లేదు.... చంద్రను.

"ఎందుకే పోరీ...! పదిరోజులకోసారి ఈ తన్నులూ గుద్దులూ? ఇవ్వి లేకపోతే సంసారం చేసినట్టనిపించదా మీ ఇద్దరికీ?"

"... ..." పోలమ్మేమీ సమాధానం చెప్పినట్టు లేదు.

"అయినా నువ్వో అయిదారిళ్ళలో పజ్జేస్తావయ్యో— నీ మొగుడు రిక్షా తొక్కుతాడు, పిల్లల్ని చదివించుకుంటూ హాయిగా బ్రతికెయ్యక మీకెందుకీ తన్నులాటలు... గుద్దులాటలు చెప్పు!!" చంద్రకు నవ్వొచ్చింది.

అవకాశం దొరకాలేగాని లలిత ఉపన్యాసాలు భలేగా ఇస్తుంటుంది.

"ఓయ్ లలితా నా కాఫీనోయ్...!"

కాఫీ విషయం మర్చిపోయిందేమోనని పిల్చేడు చంద్ర

"ఆ... వచ్చె పోరీ ఈ కాఫీ సారుకిచ్చిరా....!"

పోలమ్మ కాఫీ ఇస్తోంటే అప్పుడు పరీక్షగా చూసేడు చంద్ర...

నిజంగానే చెంపలు వాచిపోయాయ్.... మెడచుట్టూ గోళ్ళ రక్కులు....

పాపం బాగా కొట్టినట్టున్నాడు ఫూల్.

పోలిలోనికెళ్ళగానే మళ్ళీ మొదలెట్టింది లలిత.

"ఇదుగో పోరీ పిల్లలెదుగుతున్నారు— ఈ తన్నులాటలూ... గుద్దులాటలు అసహ్యంగా ఉండదూ వాళ్ళముందు? నీ కష్టం అంతా దాచెయ్యి" ఆడపిల్లుంది. రేపొద్దున దానికుపయోగపడుద్ది. నీ మొగుడో పాతిక సంపాయించడూ? దాన్నిబెట్టే ఇల్లు గడుపుకోండి"

"యాడికెళ్లొత్తయ్యమ్మా! సూడనీకి అంత బాగనేఉంటది. ఆడు పక్కగా పంజేత్తే నీ మాట ఇననీకి నీకు రోగమా?

నెలలో ఏ పదొద్దులు రిచ్చ లాగుతాడో నేసెపెడ్డి తిండికే సరిపోదు... పెద్ద పోరడు కార్ఖానలకోతడు పెద్ద పోరికి... ఇట్ల పిల్లల్ని సముదాయిచ్చుకడే సరిపోతది.

గుడిసెకు కిరాయిచ్చుకోవాలె! రోజుకి ఆరుగురం తినాలె.... మాటలా! గింత బాగోతానికి పోరగాళ్ళని ఇస్కూలికాడికెళ్లి

పంపిద్దు?'' పోలి.

"నీ మొగుడు రిక్షా తొక్కడానికేం రోగమే? అయినా అది మీ స్వంత రిక్షానే వనుకుంటా?!"

"అదేగాదు ఇప్పుడొచ్చిన కష్టం. నెలకొక్కసారి రెండ్రూపాలక్కిల్లో బియ్యం ఇస్తరుగదా... దాని మందం పన్జేస్తడు...

మిగిల్నొద్దులు... కిరాయికిచ్చుకుని వొచ్చెడి పైసల్తోడి తాగుడూ బుక్కుడూ.

గుడిసెక్కూడా సక్కగా రాడు. ఎదురేమయినా అంటివా... గిల్లు తన్నుడూ... గుద్దుడూ!

బియ్యం తేనీకి ఇస్తున్న... మీరు పన్జేత్తున్నరు నే ఇచ్చేడ్డి ఇంతేనంటడు... గీ సర్కారోల్లు లేవొల్లకేం జేత్తున్నరోగాని... గీ బియ్యం వొచ్చిన సంది బియ్యం మీదమే పన్జేస్తున్నడు... ముందే నయ్యం వెల మొత్తం రిచ్చాలాగేటోడు... బియ్యంకి పైసలెక్కయినా ఇంట్లకన్నీ పైసలు మిగిలెటివి.

గిప్పుడదేమీ లేదు....

బియ్యంకి రేటు తక్కువజేసిండ్రు.... ఈడు పనికమ్మి జేసిండు బియ్యమొక్కటే బుక్కుతమా... ఇంకెన్ని గావాలే? ఇదినా వొక్కదానింట్ల గాదు... దీనికంటే ఎక్కవో– తక్కవో... అందరి గుడిసెల్ల గిదే భాగోతం''

లలితకేమో అడుగుతోంది. పోలి చెప్తూనే పన్లు చేసుకుంటోంది. కాని చంద్రకు...

గొంతులో ఏదో అడ్డుపడ్డట్టయింది...

అస్పష్టంగా వో భావం రూపు దిద్దుకుంటోంది....

పోలమ్మ సమస్యకి అసలు కారణమేదో...!

ఇందాకట్నుంచి ఏ మాత్రం ఆసక్తి కలగని.... ఆ వార్త...

అప్పుడు చదవాలనిపించింది... చంద్రకు.

కిలో రెండ్రూపాయల ఖరీత్తో ఎల్ఐజికి బియ్యం ఇవ్వడానికి... ప్రభుత్వానికి ఒక్క కిలోకే దాదాపు రు. 2.96 పై అవుతోందట.

అంటే కిలో వొక్కంటికి తొంభై ఆరు

### జనాభాకారణం



మనదేశంలో సహజ వనరులకు ఎలాంటి కొరవా లేదు! అయినా మనం చాలా విషయాల్లో వెనుకబడి వుండానికి కారణం పెరుగుతున్న జనాభానే! ఉదాహరణకు జపాన్ దేశాన్ని తీసుకోండి! ఆ దేశంలో ఏటా ప్రతి వెయ్యిమందికీ పదకొండుమంది మాత్రమే పిల్లలు పుడుతున్నారు. మన దేశంలో అయితే జననాల సంఖ్య 37 మందీ. అలాగే 1971నుంచి 1981వ సంవత్సరంవరకూ... మనదేశ జనాభా 25 శాతం పెరిగింది! అదే జపాన్‌లో అయితే ఆ పది సంవత్సరాలలో జనాభా తగ్గింది! అయినా జపాన్‌లో మరణాల సంఖ్య ప్రతి వెయ్యిమందికీ ఆరు అయితే మనదేశంలో పదిహేను! అందుకే సార్! మనమిలా ఉన్నాం! జపాన్ అలా వుంది!!

– జూపిటర్

పైసలు ఎక్సెసివ్‌లీ ఖర్చు పెడ్తోందన్నమాట.
"అయినా మా ప్రభుత్వానికి పేదల సంక్షేమమే మొదటి ధ్యేయం..."
ఏదో అసహజత్వం...
ఇదీ అన్నీ తెలవని 'అన్నామురాలిటీ'... ఆ స్టేటుమెంటులో!
ఈ బియ్యం పథకంప్ల..
ప్రజలు... ముఖ్యంగా లోక్లాసు వాళ్లెంతో బెనిఫిట్ పొందుతున్నారు.
"నిజం....?!"
నిజమేనా... అనివోసారి...
నిజమేనేమో... అని మరోసారి అనిపిస్తున్నా అంతరాంతరాల్లో... ఏదో విరుద్ధత... చంద్రలో!
అందుకే అంత తేలిగ్గా వొప్పుకలేక పోతోంది... చంద్ర మనస్సు ఈ కనిపించే నిజాన్ని!
ఆ నిజం వెనక...
రేప్పొద్దున మరో రిక్షా వాడవు పాలమ్మ కొడుకులు...

ఇంకో పవిమనిషవ్వబోయే కూతురు...
అన్నీ నిజాలే...!
చేదుమాత్రలాంటి ఆ నిజం గుండెలో కరగడానికిష్ట పడ్తున్నట్టు లేదు.., చంద్రకి.
అందుకేనేమో... కుర్చీలోంచి లేసి గదిలోకెళ్లిపోయాడు చంద్ర.
పగలంతా అదేలాంటి అనీజీనెస్సుతో....
రాయాల్సిన కథేమీ రాయకుండానే జరిగిపోయింది.

* * *

సగం ప్రపంచం నిద్దరోతోంది...

గోడకున్న గడియారంలో.... ముళ్లు రెండూ పోటీపడి... పన్నెండుని దాటుతున్నాయ్... సిటీకి దూరంగా... కొత్తగా కట్టిన కాలొని.
నిశ్శబ్దంగా ఉండటమే కాదు....
ప్రశాంతంగామూ ఉంటుంది.
ఇంట్లో అందరూ నిద్దరోతున్నారు... చంద్ర తప్ప
మనస్సు నిండా భావాలు...
మెదణ్ణింకా ఆలోచన్లు....
ఈ రెంటినీ కలిపే ముఖ్యమైన వ రమేదో.... ఆ వేళ ఆబ్సెంట్ అయిన ఫీలింగ్!
ఆలోచన్లతో భావాలూ...

భావాల్ని ఆలోచన్లతో... కో ఆర్డినేట్ చెయ్యగలిగే సుహూర్తున్న వరం దొరకడం లేదు. అలాంటనీజినెస్సుతో ... అసహనంగా ఉంది చంద్రకి.
కుర్చీలోంచి లేచి గదిలో పచార్లు మొదలెట్టేడు... ఊహూ....
గుండె గుప్పెట్లోని పెన్నులోకి రావడం లేదు...
అందుకే పెన్ను కదలడం లేదు...
ఫ్లాస్కులోంచి... కప్పుతో కాఫీ వొంపుకుని... కిటికీ దగ్గరగా వచ్చి బయటకు చూస్తూ కాఫీ చప్పరిస్తున్నాడు చంద్ర....
కాలుని పక్కగా పోతూన్న... కాలువ...
కాలువ గట్టు కావలన్నీ.... లేబరు గుడిసెలు!
చిన్న చిన్న పూరిగుడిసెలన్నీ....

కాటుక కుప్పలు పేర్చినట్టున్నాయ్... చీకట్లో!

కెవ్వున ఏడుపందుకుందో పిల్ల... ఆ గుడిసెల్లోంచె.

ఏ పాడుకలొచ్చిందో... గుక్క తిప్పుకోకుండా ఏడుస్తోంది.

అసలే నిశ్శబ్దంగా ఉందేమో....

ఆ ఏడుపు... మరింత బిగ్గరగా వినిపిస్తోంది.

కొద్దిసేపు ఏమేమో... చెప్పిందో గొంతు... ఆ పాపకి అమ్మేమో!

ఊహు... ఏడుపాపలేదా పాప.

కాలువ గట్టెంట మొదటి గుడిసెలావుంది... వాళ్లది.

ఆ పాప నెత్తుకుని... గుడిసె బయట తిప్పుతోంది ఆవిడ. పెద్ద వెలుగేమీ లేదక్కడ...

కొద్ది కొద్దిగా పరుచుకున్న వెన్నెలనీడలు మినహా!

అప్పటికీ అయిదార్నిమిషాలై పోయింది... అయినా ఆ పాప ఏడుపాపలేదు.

ఏడుపాపించ డానికేదేదో చెప్తూన్న... ఆ అమ్మ గొంతు... మెల్లగా— మెల మెల్లగా— అక్షరమక్షరం కూడ్చుకుంటోంది రాగంగా...

ఏడవకు.... ఏడవకు—

ఎర్రి నా పాపాయి....

అంత విశాలమైన ఆకాశానికో ఉయ్యాలేసి... ఆ ఉయ్యాల్లో... వెలుగుల వెండి ముద్ద... ముద్దుల చంద్రుణ్ణే పడుకోబెట్టి....


కోటానుకోట్ల నక్షత్రాలన్నీ చుట్టూ జేరి...

ఉయ్యాల్ని మెల్లగా ఊపుతూ....

"ఏడిస్తే.... నీ కళ్ళు నీలాలు కారూ...."

అని ఆ జోల పాడ్తోన్నట్టు...

ఊహు....



ఆకాశంమీంచి... మెత్తగా వెన్నెల వర్షిస్తోన్నట్టు....

న్నో...! న్నో...!!

అంత పెద్ద రచయిత... చంద్ర....

ఆ జోలపాటని... దాన్లోని మాధుర్యాన్ని దేన్లోనూ ఇమడ్చలేక పోతున్నాడు...

చంద్ర భావుకత కలితంగా...

సముద్రంపై... వాలికిపోయిన వెన్నెల....

నీలి నీలి నీళ్ళపై వెండి పువ్వుల్లా మెరుస్తూ కదుల్తూంటేనూ....

ఆ పువ్వుల్ని కెరటాలు చిటికెన వేలు పట్టుకుని సుతారంగా ఎక్కడికో లాక్కెళుతున్నట్టు... చంద్ర గుండెల్ని సుతారంగా మీటుతూ.... ఎటెటో తీసుకెళ్తోంది...

ఆ పాట... జోలపాట, మెత్తగా... హాయిగా... మత్తుగా...!

'హాలైన కారవే బంగారు కళ్ళూ...' అంటూ!

ఎంత తియ్యని... పాట! నిజంగా ఆ

పాటకి కళ్ళు కన్నీరు కార్చడం మర్చిపోయి పాలే కార్చుతాయేమో!!

చేతిలో సగం ఖాళీ అయిన కాఫీ కప్పును చూసుకున్నాడు చంద్ర...

కాసేపు నరాల్ని ఉత్తేజపర్చి... ఆ తర్వాత హాయిగా నిద్రపుచ్చుతాయట!

ఈ ఆర్గ్యుమెంటులో నిజమెంతుందోగాని...

ఈ జోల... జోల మాత్రం...?!

కనురెప్పల్ని కాదు...

మనస్సు— మనస్సునే మెత్తగా తన వళ్ళోకి లాక్కుని నిదుర్చేస్తుందేం?

ఇంత మత్తుందా ఈ జోలపాటలు!!

అప్పటికీ బిగ్గరగా ఏడుస్తోన్న పాప ఏడుపు సన్నబడి— సన్నబడి ఇప్పుడసలు వినిపించడం లేదు..

పిల్లల్లోని సృజనాత్మకతని నిద్రపుచ్చేస్తుందట ఈ జోల....

వాళ్ల అవసరాల్ని... అవసరాలకోసం ఆరాటపడకుండానూ...

వెదుక్కోకుండానూ నిద్ర పుచ్చేస్తుందంట... ఈ జోల.

ఓ కథలో... ఆర్గ్యుమెంటిది!

నిద్రపుచ్చెయ్యడం....

ప్లస్...

సృజనాత్మకతని చంపెయ్యడం...

ప్లస్....

అవసరాలపట్ల ఆరాటాన్ని అణిచివెయ్యడం...

ఒకటీ— ఒకటీ కలిపితే...

తళుక్కుమంది... చంద్ర మెదళ్లో వో ఆలోచన!

పోయిందనుకున్న మెరుపుల వస్తువేదో దొరికిపోయిన భావన!

ఉదయాన్నుంచి ఏ ఆలోచనకీ పొంతన్లేకుండా...

బ్లాక్ అయిపోయిన ఆలోచనలకి....

రిమోట్ కంట్రోలర్ దొరికిపోయింది!

విచ్ ఈజ్ కంట్రోల్స్....

విచ్ ఈజ్ కో—ఆర్డినేట్స్ వన్‌టూ ఎనదర్...

పోలమ్మ మొగుడు నెలకో పదిరోజులకంటే ఎక్కువ పన్జెయ్యడట.

వాడికి పన్జెయ్యాల్సిన ఆసక్తే లేదు...

అవసరం...? ఏమో!

నాలుగు రూపాయలకు దొరికే కిలో బియ్యం రెండ్రూపాయలకే దొరుకుతున్నాయ్... ఎక్కువ కష్టపడాల్సిన అవసరమూ కనిపించడం లేదు... మరి!

ఈ బెనిఫిట్ మామూలు మనిషికందివ్వడానికి... ఒక్క కిలో 0.96 పై నష్టం! ఒక్కో జిల్లాకి నెలకి సగటున నలభై ఎనిమిదివేల క్వింటాళ్ళ బియ్యం ఇస్తుంటే... మొత్తం రాష్ట్రానికి నెలకి పదకొండు లక్షల పైచిలుకు క్వింటాళ్లు కావాలి. ఒక్కో కిలోకి తొంభై ఆరు పైసలు... సంవత్సరం మొత్తానికి రాష్ట్రానికి వందకోట్లకి పైనే... అదనపు వ్యయం అవుతోంది. మామూలు వ్యయమూ ప్లస్ ఈ అదనపు వ్యయము...

బాప్...

చంద్ర గుండెలో క్షణం కొట్టుకోవడం ఆడి మళ్ళీ మొదలయ్యిందా అర్థంచిందతనికి.

అది బెనిఫిట్ పేదవాళ్ళకి దక్కుతున్నందుకు కాదు....

నిధుల్ని ఉపయోగపర్చు కోకపోవడం ఎలాంటిదయినా...

దుర్వినియోగ పర్చడం మాత్రం ఖచ్చితంగా నేరమే!

ఆవేశ పడ్తోంది... చంద్ర మనస్సు.

ఆవేశపెడ్తోంది చంద్ర మనస్సు....

మామూలు మనుష్యుల్ని సులభంగా టెస్ట్ చేసి... తమ వైపు తిప్పుకుని వోట్లని కాపాడుకునే ఆయుధంగా ఈ రెండ్రూపాయల బియ్యం పథకం ఉపయోగించుకుంటున్నారు. ఈ ఆయుధపు తయారీకి...

ప్రజలమీద చల్లే ఈ మత్తుమందు ఖర్చు... కొన్ని కోట్లు!

దీనివల్ల ఉపయోగం?

మరో ప్రభుత్వం వస్తే ఈ బెనిఫిట్ కంటిన్యూ అవుతుందా?

మరి ఈ లోటు?

"మేధావుల్లా... మీ మేధస్సేదీ....?!" చంద్ర గుండెల్లో మేధావులకో పొలికేక! అవసరాల కోసం శక్తిని ఉపయోగించుకునే అవసరాన్ని పోస్టుఫోన్ చేయిస్తూ... నిద్రపుచ్చుతూ...

చీప్ ట్రిక్స్‌తో టెస్టుచేస్తూ.... ఎందుకీ బెనిఫిట్?

సంవత్సరానికయ్యే ఖర్చు.... అదనపువ్యయం కలిపితే వచ్చే మొత్తం... వో క్షణం కళ్ళు మూసుకున్నాడు చంద్ర... దేన్నో మననం చేసుకుంటున్నట్టు... పొగలు కక్కుతూన్న పెద్ద పెద్ద పొగగొట్టాలు శ్రామికుల్ని పిలుస్తోన్నట్టు... గుప్ గుప్‌మని పొగను వదుల్తున్నాయ్... పెద్ద సైరన్ మోత! శ్రామికులారా మీకే ఈ పిలుపు అన్నట్టుంది... ఆ పెద్ద ఇండస్ట్రీ సైరన్

పిలుపు.

ప్యూర్ మాన్యువల్ పవర్ అవసరమయ్యే ఇండస్ట్రీస్ పెట్టి.... పదికాలాలపాటు... మనిషికి జీవనాన్నిస్తాయ్...

ఆ పూట కడుపు నింపి... ఖజానా ఖాళీ చేసే బియ్యం పథకం ప్రజలకేమీ చెయ్యలేదు. కేవలం... వోట్లివ్వడం తప్ప.

ఏ పాలీ మొగడూ పని తప్పించుకునే అవసరం ఉండదు....

ఆకాశానికెదగాల్సిన ఏ పాలికొడుకు కార్ఖానా చక్రాల మధ్య.... నలిగిపోవాల్సిన అవసరమూ ఉండదు.

చంద్ర మనస్సులో ఊహలు....

ఆ ఊహల్లో రూపుదిద్దుకొంటున్న వో ఊహా చిత్రం!

కళ్ళముందు...

పబ్లిక్‌గా....

ఎంతన్యాయం జరిగిపోతోంది?

ప్రజలకెంత తీపి తీపి మాత్రల్ని మింగిస్తోంది ప్రభుత్వం?!

పాపం ప్రజలకే తెలీదు...

ఇవి తీపి మాత్రలు కావని.... తేనెపూసిన మత్తు బిళ్ళలని...

ఈ మత్తులో ప్రభుత్వం దోచేసుకుంటోందని....

శ్రమని దోచుకుంటోందని... కాదు—

దీన్ని దోచుకునే వర్గం ఎలాగు వొకటుంది.

శ్రమించే శక్తిని దోచుకుంటోందని...

శ్రమించే శక్తిని నిద్రపుచ్చుతోందని....

దాంతోపాటు దేశాన్ని నిలువుదోపిడీ చేస్తోందని....

చందుకి రిలీఫ్‌గా ఉంది.

ఉదయాన్నుంచి గుండెల్లోకి గాలికూడా రాకుండా వరబలి చేసిన ఆలోచనల్లు.... ఒక్కొటొక్కటిగా తేలిపోతున్నప్పుడు కలిగే రిలీఫ్ అది.

తనక్కావాల్సిందేమిటో తెలిసిపోయింది..

ఇన్నాళ్ళు... ఇన్నేళ్ళు... తనను పైకి తెచ్చి బతికించే రచనల్లు మినహా....

తనలోని రచయితకి ఊపిరిపోసే రచనల్లేమీ చెయ్యలేదనే గిల్టీనెస్‌కి... సమాధానం... ప్రభుత్వం చేస్తోన్న ఈ తియ్యని....

దీన్ని ప్రజల మధ్యకు పంపించడం వో నిజాన్ని నిర్భయంగా చెప్పడం.

గడియారం ఐదుగంటలు కొట్టి పలకరిస్తోంది...

తూరుపింటి ముంగిట్లో వేగుచుక్క నవ్వుతోంది...

నివ్వటేలా....

వెక్కిరించినట్టు కాదు... నిండుగా అభినందిస్తోన్నట్టు.

కాలవకావలిపక్క గుడిసెలన్నీ... కాటుక కుప్పలు పేర్చినట్టు లేవు.

మెల మెల్లగా చీకటి కరిగిపోయి వెలుగు నిండుతున్న క్షణంతో...

మత్తు వొదిలించుకుని ప్రపంచాన్ని చూడబోతున్నట్టున్నాయ్.

అప్పుడు కదిలింది చందుకిలా...

ప్రభుత్వం పాడుతున్న కొత్త 'జోల'కి అసలు భాష్యం ఎందుకు చెప్పగూడదు అన్నట్లు!

✤